ఇచ్చిన మాట తప్పిన జగన్

- ఆగ్రీ గోల్డ్ బాధితులకు న్యాయం జరిగే వరకూ పోరు
- 'అగ్రిగోల్డ్' అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సనపల నర్సింహులు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : మాట తప్పను, మడమ తిప్పను అని అంటున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అగ్రీ గోల్డ్ బాధితులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో విఫలం అయ్యారని, వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చాలని, అగ్రిగోల్డ్ డిపాజిట్ దారులకు వెంటనే చెల్లింపులు చెయ్యాలని ఆగ్రి గోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సనపల నర్సింహులు డిమాండ్ చేశారు. 'అగ్రీ' అసోసియషన్ రాష్ట్ర వ్యాప్త పిలుపు లో బాగంగా సోమవారం స్థానిక ఎన్జీఓ హెూమ్ నుంచి జెడ్పీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, అక్కడ నిరసన ప్రదర్శ చేపట్టారు. ఈ సందర్భంగా నర్సింహులు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తానని ఇచ్చిన మాట ముఖ్యమంత్రి నిలబెట్టుకోవాలని, అగ్రిగోల్డ్ కంపెనీ యాజమాన్య దొంగలను శిక్షించి, అగ్రిగోల్డ్ సంస్థలను ప్రభుత్వ పరం చేసుకొని వారి ఆస్తులు అమ్మి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అధికారం లోకి వచ్చిన ఆరు నెలల్లో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన వైసీపీ నాయకులు కొంత మొత్తం డబ్బులు జమ చేసి చేతులు దులుపుకోవడం దారుణం అన్నారు. ప్రజా సంక్షేమ ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ పెద్దలకు అగ్రిగోల్డ్ బాధితుల ఆక్రందన పట్టడం లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ పెద్దలు ఇచ్చిన హామీ నెరవేర్చకుండా వైసీపీ ఎన్నికలకు వెళితే వారికి బుద్ధి చెప్పడానికి బాధితులు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల కోడ్ వచ్చే లోగా బాధితుల అందరికీ డబ్బులు చెల్లించాలని, మృతి చెందిన కుటుంబాలకు ఎక్స్ గ్రేసియ అందించాలనీ, లేని పక్షం లో వైసీపీ నీ నమ్మే ప్రసక్తే లేదని, ఎవరైతే అగ్రిగోల్డ్ బాధితుల కు స్పష్టమైన హామీ ఇస్తారో ఆ పార్టీ కే అసోసియేషన్ మద్దతు తెలుపుతుందన్నారు. ఈ పోరాటాల్లో ఈ నెల 28, 29 తేదీల్లో విజయవాడ లో బాధితులు, ఆత్మహత్య చేసుకొని, మనో వేద తో చనిపోయిన కుటుంబాల తో 30 గంటల వియోచన దీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాధితులు అందరికీ న్యాయం జరిగే వరకూ పోరాటం సాగుతుందని స్పష్టం చేశారు . అనంతరం స్పందన లో వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చాపర వెంకటరమణ, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం. యుగంధర్, అగ్రి' అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జయ సింహ, రాష్ట్ర మహిళా కార్యదర్శి అరెలమ్మ, అసోసియేషన్ నాయకులు పీవీ రమణ, జె. గిరిబాబు, భాస్కర రావు, లక్ష్మి నారాయణ, రాజారావు, అప్పలస్వామి, శ్రీదేవి, ఎర్రమ్మ, పెద్ద సంఖ్యలో బాధితులు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1, 2 పోస్టులు పెంచాలి

- ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి
- అభ్యర్థుల వయోపరిమితి 44 ఏళ్ల కు పెంచాలి
- ఏఐవైఎఫ్ నాయకులు యుగంధర్, శ్రీనివాసరావు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ -1,2 ఉద్యోగాల సంఖ్యను పెంచి నియామక నోటిఫికేషన్ ఇవ్వాలని ఏఐవైఎఫ్ (ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్) రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావులు డిమాండ్ చేశారు. నిరుద్యోగుల సమస్యల పట్ల సోమవారం స్పందనలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక ఏళ్ల నుండి ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ కోసం ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామన్న ప్రభుత్వ ప్రకటనను తాము స్వాగతిస్తున్నామని అయితే అభ్యర్థుల వయోపరిమితి మించిపోతున్నందున వయో పరిమితుని 42 సంవత్సరాల నుండి 44 సంవత్సరాలకు పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వ డిగ్రీ మరియు జూనియర్ కళాశాలల లెక్చరర్ పోస్టులకు ఏపీ సెట్ పరీక్షలను వెంటనే నిర్వహించాలని కోరారు. కేవలం ఎన్నికల ప్రచారం కోసమే కాకుండా నిరుద్యోగ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి అన్ని ప్రభుత్వశాఖల్లో ఖాళీగా ఉన్న 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీకి చర్యలు తీసుకోవాలని కోరారు. ఆరు సంవత్సరాల నుండి డీఎస్సీ నోటిఫికేషన్ రాలేదని ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి కూడా నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో భర్తీ చేస్తున్న అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్ నియమా మకాలలో అవినీతి అక్రమాలకు తావు లేకుండా రోస్టర్ పద్ధతి ప్రకారం భర్తీ కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా సేద్యం వైద్య రంగాలకు పెద్ద పీట

ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర - ఆమదాలవలస : విద్య వైద్యం సేద్యం ఈ మూడు రంగాల కు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెద్ద పీట వేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఉన్న పాఠశాల ల రూపు రేఖలను మారుస్తున్నా రన్నారు. సేద్యంలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టా రన్నారు అదేవిధంగా వైద్య రంగంలో ప్రతి పేదవాడికి వైద్యం అందాలనే ఏకైక లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుంద న్నారు. ఆమదాలవలస మండలం తోటాడ గ్రామంలో సోమవారం గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వారికి అందిన సంక్షేమ పథకాలను వివరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మాజీ ఎంపీటీసీ బెండి రమణ పి ఏ సీ ఏస్ అధ్య క్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, గురుగు బెల్లి ప్రభాకర్ రావు, కిషోర్, గురుగుబెల్లి నీలారావు,గురుగుబెల్లి చలపతి తదితర వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదులు చట్ట ప్రకారం పరిష్కారం చూపాలి

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : స్పందన ఫిర్యాదులు చట్ట ప్రకారం కచ్చితంగా పరిష్కారం చూపాలని, పునరావృతం అవ్వకూడదు అని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ తోపాటు అదనపు ఎస్పీలు విఎస్ మణికంఠ ,జె.తిప్పేస్వామి ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి యొక్క సమస్యలను తెలుసుకొని ఫిర్యాదులపై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఇందులో భాగంగా జిల్లా యస్.పి కార్యాలయంలో 29 ఫిర్యాదులు స్వీకరించారు. ఇందులో కుటుంబ తగాదాలకు 2, అస్తి సంభంధమైన 4, మోసాపురితమైనవి 4, ఇతర పిర్యాదులు 10, పాతవి 9 వచ్చినవి.జిల్లా పరిదిలోని ప్రజలు నేరుగా వచ్చి కలిసి తమ యొక్క సమస్యల తెలియపరిచి వినతులను అందజేశారు. వారి యొక్క సమస్యలపై ఎస్పీ సానుకూలంగా స్పందించి ప్రతి ఒక్కరిని అర్జీల విషయాలు అడిగి తెలుసుకొని సంబందిత పోలీస్ స్టేషన్ల పరిదిలోని అధికారులకు తక్షణమే ఫోన్ కాల్ ద్వార సమాచారం అందించి ప్రజల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకువాలిన్నారు.ఈ సందర్భంగా జిల్లా యస్.పి మాట్లాడుతూ జిల్లాలోని ఫిర్యాదుదారులు 'స్పందన' ఫిర్యాదులను మీ పరిదిలోని పోలీసు స్టేషన్ నందు కూడా ఫిర్యాదు చేయవచ్చుని. ఫిర్యాదుదారుల సమస్యలను నిర్ణీత సమయంలో విచారించి పరిష్కరిస్తాము అని, జిల్లాలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని యస్.పి తెలియజేసారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకార విచారణ జరిపి, నిర్దేశించిన గడువు లోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుంది భరోసా కల్పించారు.

అభాగ్యులకు ఆసరా వైఎస్సార్ బీమా : ఎంపీపీ పైల

విశాలాంధ్ర - సోంపేట/కంచిలి : కుటుంబంలో యజమాని మరణించి నటు వంటి అభాగ్యులకు వైఎస్సార్ బీమా పథకం అండగా నిలుస్తుందని కంచిలి ఎంపీపీ పైల దేవదాసురెడ్డి అన్నారు. కంచిలి మండలం తలతంపర పంచాయతీ ప్రధాన పుట్టుగలో ఇటీవల జగన్నాథ్ బిసాయి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయనభార్య నీలా బిసాయి సోమవారం వైఎస్సార్ బీమా తక్షణ సహాయంగా పది వేల రూపాయలను గ్రామసర్పంచ్ డాక్టర్ జగబందు దొళాయితో కలిసి ఎంపీపీ అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గతం కంటే అధిక మొత్తాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పెంచి బాధిత కుటుంబాలకు బాసటగా నిలుస్తున్నారని అన్నారు. ఈ ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు వంటివని అన్నారు. మిగతా మొత్తం త్వరలో నామిని బ్యాంకు ఖాతాకు జమ అవుతుందని అన్నారు. ఎంపీటీసీ బృందావన బిసాయి, నీలాంబర బిసాయి పాల్గొన్నారు.

అక్కుపల్లి అంగన్వాడీ కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : మండలం అక్కుపల్లి అంగన్వాడీ కేంద్రంలో బియ్యం అవకతవకలు జరుగు తున్నాయని అందిన సమా చారం మేరకు జిల్లా పి.డి శార్వాణి సోమవారం అక్కుపల్లి అంగన్వాడీ కేంద్ర రికార్డులను తనిఖీ చేశారు. దీనికి సంబంధించిన అక్కుపల్లి సచివాలయంలో అధికారులు, అంగన్వాడీ కర్యకర్తలతో మాట్లాడి బియ్యం అక్రమం తరలింపుపై దర్యాప్తు నిర్వహించారు. ఇంకా మరింత సమాచారం రావాల్సి ఉందని, వచ్చిన వెంటనే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుం టామని తెలిపారు. ఆమెతో పాటు సూపర్‌వైజర్ గంగమ్మ, విఆర్‌వో ఇందిరాప్రియదర్శిని ఉన్నారు.

ఘనంగా రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - టెక్కలి : శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నా యుడు జన్మదినం సంద ర్భంగా టెక్కలి పార్టీ కార్యాలయం లో జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో టెక్కలి మండల అధ్యక్షులు బగాది శేషగిరిరావు, హను మంతు రామకృష్ణ, చాపర గణపతి రావు,మామిడి రాము,మట్టా పురుషోత్తం, సుందరమ్మా, ఇప్పిలి జగదీష్, టెక్కలి మండల నాయకులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం ఆరోగ్యానికి శ్రేయస్కరం

విశాలాంధ్ర - సరుబుజ్జిలి : వివిధ రకాల ఎరు వులు, పురుగుల మందుల వాడుతూ పండిస్తున్న కూర గా యలు, ఆహార ధాన్యాలు తింటూ ఆరోగ్యవంతమైన శరీరాన్ని రోగాల బారిలో పడేస్తున్నారని సరు బుజ్జిలి మండల సిఆర్పి పైడి మన్మధరావు అన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిన ఆహార పదార్థాలు తినడం వల్ల మన జీవిత కాలాన్ని పెంచుకోగలమని అన్నారు. మండల కేంద్రంలోని తాసిల్దారువారి కార్యాలయం ఎదురుగా ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించినటువంటి కూరగాయల స్టాల్ ను ఏర్పాటు చేశారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలను ప్రజలకు పరిచయం చేశారు. పకృతి వ్యవసాయం చేసే విధానాన్ని విపులంగా వివరించారు. మండలంలో ఎవరైనా ప్రకృతి వ్యవసాయం చేయాలనుకుంటే మమ్మల్ని సంప్రదించాలని, వారికి తగిన సూచన మరియు సలహాలు ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి టి.తిరుమలరావు, సుమ పాల్గొన్నారు.

నేరాల అదుపునకు ప్రత్యేక నిఘా

విశాలాంధ్ర - కాశీబుగ్గ : పలాస కాశీబుగ్గ ప్రాంతంలో నేరాల అదుపునకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటామని కాశీబుగ్గ సి.ఐ నవిన్‌కుమాన్ అన్నారు. సోమవారం పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ గతంలో వజ్రపుకొత్తూరు ఎస్.ఐగా పని చేసిన అనుభవంతో పాటు ఈ ప్రాంతంపై పూర్తిగా అవగాహన ఉందన్నారు ప్రధానంగా జంట పట్టణాల్లో ట్రాఫిక్ విపరీతంగా పెరిగి పోయిందని, వాటిని నియంత్రించేందుకు కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా యువత చెడు మార్గాల్లో వెళ్లకుండా సన్మార్గంలో పయ నించేందుకు దృష్టి సారించాలని, ద్విచక్ర వాహనాలపై ముగ్గురు వెళ్లరాదని సూచించారు. ఆటో వేగం నియంత్రించేందుకు డ్రైవర్లు కృషి చేయాలని, కేపాసిటి మించిన ప్రయాణీకులతో నడప రాదని అన్నారు. బంకేశ్వరగుడి మార్గం గతంలో వన్ వేగా ఉండేదని, దానిని పున:రుద్ధరించాలని విలే కరులు సూచించగా అందుకు సానుకూలంగా సి.ఐ స్పందించారు. పండగల సమయంలో వెళ్లే వారు పోలీసుల స్టేషన్‌కు తెలియజేయాలని, ఎల్.హెచ్.ఎస్ సిస్టంను వినియోగించుకోవాలని కోరారు. పేకాట, గుట్కా రవాణా, వంటి వాటిపై దృష్టిసారిస్తామన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ల ధర్నాకు మద్దతు పలికిన జనసేన రామ్మోహన్ రావు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లు విధులలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని, కేంద్ర ప్రభుత్వ నియమాలను పాటిస్తూ వేతనం రూ. 26 వేలు కు పెంచాలని జిల్లా లో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లు స్థానిక కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. జనసేన పార్టీ తరపున ఆమదాల వలస నియోజకవర్గ ఇన్చార్జి పేడాడ రామ్మోహన్ రావు మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకాన్ని పూర్తిస్థాయిలో బాధ్యతగా అమలు చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు పట్ల ప్రభుత్వం ఈ రకమైన ధోరణి అవలంబించడం తగదని అన్నారు. వారికి సత్వరమే న్యాయం చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, వారి డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. భవిష్యత్తులో జనసేన పార్టీ బలంగా పోరాడుతూ వారికి న్యాయం చేకూర్చే విధంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు పైడి మురళీమోహన్, గంగు కోటేష్, పొట్నూరు ప్రసాద్, పొన్నాడ బాలకృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా 'కింజరాపు' జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - నరసన్నపేట : శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కింజరాపు రామ్మోహన్‌నాయుడు జన్మదిన వేడు కలు సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర రైతు కమిటీ అధ్య క్షులు, మర్రిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి కేక్‌ను కట్ చేశారు. అనంతరం పచ్చని చెట్లు-ప్రగతికి మెట్లు అనే నినాదంతో దేశం నాయకులు, కార్యకర్తలు పట్టణ వీధుల్లో మొక్కలు నాటారు. అలాగే మండలంలో గొట్టిపల్లి పంచాయితీ పరిధిలో వున్న తపోవన వృద్ధాశ్రమంలో వృద్ధులకు పళ్ళు, కంబళ్ళు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేశం ప్రతినిధులు, గొద్దు చిట్టిబాబు, కింజరాపు రామారావు, శిమ్మ చంద్రశేఖర్, పూతి రమణ, బోయిన సతీష్, పూణ్ణ వేంకటేశ్వరరావు, బోయిన ఆనందరావు, సరివల్లి మధు, శిమ్మ లక్ష్మణరావు, జల్లు చంద్రమౌళి, రామలక్ష్మీ, అడపా చంద్రశేఖర్, కన్నేపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జీడికి గిట్టుబాటు ధర కల్పించండి

విశాలాంధ్ర - మందస : ఉద్దనం జీవనాధార పంట అయిన జీడి గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని, రైతు భరోసా కేంద్రాలు ద్వారా జీడి పిక్కలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని యూడిఎఫ్ అధ్యక్షులు సొర్ర రామారావు కోరారు. సోమవారం శ్రీకాకుళం జిల్లా పరిషత్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో జే.సి మల్హారవు నవీన్‌కు యూడిఎఫ్ కార్యవర్గ సభ్యులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ గతంలో 14000 రూపాయలు పలికిన 80 కేజీల జీడి పిక్కల బస్తా ఈ ఏడాది 8000 రూపాయలు పడిపోయిందని అన్నారు. వ్యాపారులు జీడి పప్పు ధర రోజు రోజుకు పెంచుకు పోతున్నా సరే జీడి పిక్కలు ధర మాత్రం పెరగడం లేదు సరికదా ఇంకా తగ్గించుకుంటూ పోతూ జీడి వ్యాపారులు అందరూ సిండికేట్‌గా మారి రైతులు నడ్డి విరుస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. రోజు రోజుకు పంట దిగుబడి కోసం మదుపు పెట్టుబడులు పెరుగుతున్నా సరే గిట్టుబాటు ధర లేక రైతులు అందరూ అప్పులు పాలవుతున్నారు అని అన్నారు. దళారులు ప్రమేయం తో 80 కేజీల జీడి పిక్కలుకు బదులు కొన్ని చోట్ల తరుగు పేరుతో 85 కేజీల వరకు దొచుకుంటున్నారని అన్నారు.రానున్న జీడి పంటను రైతు భరోసా కేంద్రాలు ద్వారా కొనుగోలు చేసి, గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూడిఎఫ్ గౌరవ అధ్యక్షులు దున్న. గాంధీ వర్మ, ఉపాధ్యక్షులు పందిరి శ్రీను, కార్యదర్శి పిచ్చుక. కిరణ్, సంస్కృతిక కో ఆర్డినేటర్ మడియ. ప్రశాంత్, యాదవ రావులు వున్నారు.

ఘనంగా వినోద్ మిశ్రా వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర - పలాస : మండలం బొడ్డపాడు కాలనీలో సిపిఐఎంఎల్ లిబరేషన్ ఆద్వర్యంలో సోమవారం వినోద్ మిశ్రా వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వినోద్ మిశ్రా, జోహార్, భక్షీ, నాగభూషణం పట్నయక్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు విప్లవ పతాకాన్ని సీనియర్ సభ్యులు వంకల చంద్రయ్య, సారా పాపయ్య ఆవిష్క రించారు. ఈ సందర్భంగా లిబరేషన్ జిల్లా నాయకులు మద్దిల రామారావు మాట్లాడుతూ వినోద్ మిశ్రా మూడుసార్లు జాతీయ కార్యదర్శిగా పనిచేసి పార్టీ తన దైన శైలిలో దేశ పరిస్తితిలకు తగినట్లుగా పార్టీని బలోపేతానికి కృషి చేశారన్నారు. అజ్ఞాతంలో ఉన్న పార్టీని కలకత్తా మహాసభలో పార్టీని బహిర్గతం చేసి ముగ్గురు సెంట్రల్ కమిటీ సభ్యులు నుండి జాతీయ స్థాయిలో పార్టీని బలోపేతం చేసిన గొప్ప నాయకుడు వినోద్ మిశ్రా అని కొనియాడారు. వినోద్ మిశ్రా ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు వంకల అప్పయ్య, మహిళా నాయకులు కోనారి ఈశ్వరమ్మ, పోతన పల్లి బాలరాజు, మద్దిల పాపారావు, మద్దిల వేమలయ్య, మద్దిల జగదీష్, బొడ్డు విజయ, మద్దిల తులసమ్మ, పోతనపల్లి శివ, జడ్డే జోగారావు, జడ్డే నేతాజీ, వంకల తవిటయ్య, మామిడి జానకి రావు, దాసరి ఆదినారాయణ, మద్దిల లచ్చయ్య, మద్దిల రాజారావు, వంకల రామయ్య పాల్గొన్నారు.

అభివృద్ధికి మారుపేరు రామ్మోహన్ నాయుడు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : అభివృద్ధి పథంలో నడిపించాలన్న, అభివృద్ధి చేయాలన్న, అభివృద్ధికి మారుపేరు పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు అని రుంకు హనుమంతపురం పంచాయతీ సీనియర్ తెలుగుదేశం నాయకులు టంకాల రామారావు అన్నారు. పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా, సోమవారం రుంకు హనుమంతపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఘనంగా రామ్మోహన్‌నాయుడు జన్మదినోత్సవాన్ని జరిపారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ, తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు, టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చంయుడు, ఎంపి రామ్మోహన్ నాయుడు మారుమూల ప్రాంతాలను ఎంతో అభివృద్ధి చేస్తారని అన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి తెలుగుదేశం కుటుంబ సభ్యులు జన్మదినోత్సవం ఉత్సవాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సమన్యాయం ప్రజలందరికి అందేలా చూడాలి

స్థానిక జూనియర్ సివిల్‌జడ్జి ప్రసన్నలత

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : మన భారత దేశానికి స్వతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలు అయినా ఇంకా వెనుకబడిన వారు వున్నారంటే అది అలోచించి, ప్రజలందరూ సమాన స్థాయిలో జీవనాన్ని గడిపేలా చూడాలని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయసేవాసంఘం అధ్యక్షు రాలు బిఎంఆర్. ప్రసన్నలత అన్నారు. సోమవారం వెనుకబడిన తరగతుల ప్రజల హక్కుల దినోత్సవం సందర్భంగా స్థానిక విక్టరీ జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా అమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారత రాజ్యాంగ లక్ష్యం అయిన సమన్యాయం అందరికి అందేలా చూడాలని, మన రాజ్యాంగం ద్వారా ప్రజలందరికి సమాన అవకాశాలను కల్పించడం ద్వారా ప్రతీ ఒక్కరూ ఇంకొకరికి సహాయం అందించడం ద్వారా దీనిని సాధించవచ్చని అమె తెలిపారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు బానిసలు కాకూడదాని, ఏదైనా ఔషధాన్ని అతిగా తీసుకోవడం కూడా ప్రమాదకరం అని తెలిపారు. అదేవిధంగ గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నిషేధమని, అటువంటి పరీక్షలు చేసిన వైద్యులకు జరిమానాలతోపాటు జైలు, వైద్యుల పట్టాలను కూడా రద్దు చేస్తారని, లింగ నిర్ధారణ పరీక్షలు చేయించిన వారికి కూడా జైలు శిక్షలు ఉన్నాయని అమె తెలిపారు. విద్యార్థులు అందరూ బాగా చదువుకుని వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, విద్యాసంస్థలకు మంచిపేరు తెచ్చి ఉన్నత స్థాయిలో నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాధులు దుంపల నర్సింహమూర్తి, వెలమల అప్పలనాయుడు, పంచిరెడ్డి అర్జునరావు, ఏఎస్ఐ కె. మన్మధరావు, విక్టర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతు శ్రీనివాస ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలి

టెక్కలి డిప్యూటీ విద్యాశాఖధికారిని పగడాలమ్మ

విశాలాంధ్ర - మెళియాపుట్టి : సైన్స్ ఎగ్జిబిషన్ల ద్వారా విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవచ్చునని టెక్కలి డిప్యూటీ విద్యాశాఖధికారిని పగడాలమ్మ అన్నారు. దక్షిణ భారతదేశ విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన 2023-24 కార్యక్రమంలో భాగంగా, ఉన్నత పాఠశాల విద్యార్థులతో మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని మండలంలో గల చాపర జిల్లా పరిషత్ హైస్కూల్లో సోమవారం నిర్వహించారు. మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్లో 14 ఉన్నత పాఠశాలల నుండి వ్యక్తిగత, సామూహిక, మరియు ఉపాధ్యాయ ప్రాజెక్టులు మొత్తంగా 70 ప్రాజెక్టులు ప్రదర్శించగా వ్యక్తిగత ప్రాజెక్టులో చాపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఆర్. యశస్విని ప్రథమ బహుమతి సాధించగా, గొప్పిలి జడ్పీ హైస్కూల్ విద్యార్థి కె. ప్రశాంత్ ద్వితీయ బహుమతిని, సామూహిక ప్రాజెక్టులలో భాగంగా చాపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన డి. హారిక బృందం ప్రథమ బహుమతి, జాడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పి. సాయినిఖిల్ బృందం ద్వితీయ బహుమతి, ఉపాధ్యాయ ప్రాజెక్టులలో భాగంగా పెద్దపద్మాపురం భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు ఎం. నిరంజన్ ప్రథమ బహుమతిని సాధించారు. విజేతలకు డిప్యూటీ డీఈవో బహుమతులు ప్రధానం గావించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ పగడాలమ్మ తోపాటు మెలియా పుట్టి మండల విద్యాశాఖాధికారులు ఎస్. దేవేంద్రరావు, ఎం. పద్మనాభరావు, జీజే కాలేజ్ ప్రిన్సిపాల్ వైకుంతరావు, హెచ్ఎం గణపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యం

ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్



విశాలాంధ్ర - కవిటి : డాక్టర్ వైయస్సార్ ఆరోగ్య శ్రీ ద్వారా ప్రతీ పేద ,మధ్య తరగతి ప్రజలకు మెరుగైన ఉచిత కార్పొరేట్ వైద్యం అందించడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్ అన్నారు. ఈ మేరకు సోమ వారం మండల కేంద్రమైన కవిటి వైఎస్ఆర్సిపి కార్యాలయం వద్ద విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కడియాల ప్రకాష్ మాట్లాడుతూ వైయస్సార్ ఆరోగ్యశ్రీ పరిమితిని 25 లక్షల రూపాయల వరకు పెంచడం శుభ పరిణామం అని అన్నారు. పేదవాడికి క్యాన్సర్ వంటి ప్రాణంతక ఖరీదైన వ్యాదులకు పరిమితిని 25 లక్షల వరకు ఉచిత వైద్యం అందించి నందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.గత ప్రభుత్వం ఏడాదిలో 1034 కోట్లు మాత్రమే ఖర్చు పెడితే వైసిపి ప్రభుత్వం మాత్రం 4,100 కోట్లు రూపాయలను ఖర్చు చేసిందని తెలిపారు.వైద్య రంగ సంస్కరణలతో 55 నెలలు కు 32,279 కోట్లు ఖర్చు చేసిందని అన్నారు.అలాగే ఆరోగ్యశ్రీలో చికిత్స తీసుకున్న రోగి పూర్తిగా కోలుకొని తిరిగి వారి పనులలో కి వెళ్లినంతవరకు వారి జీవానోపాధి నిమిత్తం(డాక్టర్ వారి సూచన మెరకు) జగనన్న ప్రభుత్వం బరోసా అందిస్తుందని అన్నారు.గత ప్రభుత్వం 1059 వ్యాదులకు మాత్రమే ఆరోగ్యశ్రీ పరిమితం చేస్తే అదే నేడు జగనన్న ప్రభుత్వం 3,257 వ్యాదులకు ఆరోగ్యశ్రీ వర్తించే విదంగా సేవాలందిస్తుండం ప్రజలందరు గమనించాలని అన్నారు.అలాగే ఆరోగ్య శ్రీ,ఆసరా, నాడు నేడు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం మెడికల్ కాలేజీల నిర్మాణం,మన ప్రాంతంలో కిడ్నీ పరిశోధన కేంద్రం,ఆసుపత్రి (85 కోట్లు) నిర్మాణం చేసి ప్రారంభించడం పేదవాడి ఆరోగ్యంకు ముఖ్యమంత్రి మరింత భరోసా కల్పించారని అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజానీకం తరపున ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్, ఏఎంసి వైస్ చైర్మన్ నీలయ్య, ఎంపీటీసీ పూడి నీలాచలం,వైసీపీ నాయకులు,బద్రి ప్రకాష్,ఎన్ని అశోక్, కర్రీ సత్యనారాయణ,ఎస్పీ ప్రవీణ్,దుద్ది ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం పురపాలక సంఘం
షార్ట్ టెండర్ నోటీసు

టెండరు నోటీసు నెం.66/2017-18/E1 తే:16-12-2023ది

ఇచ్ఛాపురం పురపాలక సంఘంలో జనరల్, ప్లాన్ గ్రాంట్, SCSP మరియు 15 వ ఆర్థిక సంఘం నిధుల పనులు గూర్చి టెండర్లు e-Procurement ద్వారా ఈ క్రింది విధముగా పిలువబడుచున్నవి.

మొత్తం పనుల సంఖ్య	:	14 (జనరల్ నిదులు) మొదటి మరియు మూడువ పిలుపు
అంచనా విలువ	:	రూ. 17.30 లక్షలు
మొత్తం పనుల సంఖ్య	:	6 (SCSP నిధులు)
అంచనా విలువ	:	రూ.16.00 లక్షలు
మొత్తం పనుల సంఖ్య	:	2 (15వ ఆర్థిక సంఘం నిధులు) నాలుగవ పిలుపు
అంచనా విలువ	:	రూ.10.01 లక్షలు
మొత్తం పనుల సంఖ్య	:	1 (నాన్ ప్లాన్ గ్రాంట్) రెండవ పిలుపు
అంచనా విలువ	:	రూ.12.93 లక్షలు
బిడ్ డౌన్‌లోడింగ్ ప్రారంభం	:	తే 19-12-2023ది ఉదయం 5 గంటలకు

బిడ్ క్లోజింగ్ : తే 27-12-2023ది మరియు తే 04-01-2024 మధ్యాహ్నం 3 గంటల వరకు

బిడ్ రిసీప్ట్ ఆఖరి : తే 27-12-2023ది మరియు తే 04-01-2024 సాయంత్రం 4 గంటల వరకు

బిడ్ ప్రైస్ ఓపెనింగ్ : తే 27-12-2023ది మరియు తే 04-01-2024 సాయంత్రం 5 గంటల వరకు

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 098947-231176, 9553296629
ఇతర వివరములకు http:www. eprocurement.gov.in వెబ్ సైట్ నందు చూడగలరు.

సం.//- కమీషనర్
ఇచ్ఛాపురం పురపాలక సంఘం

మృతుల కుటుంబాలకు పద్మప్రియ పరామర్శ

విశాలాంధ్ర - నరసన్నపేట : మండలంలో పారశిల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన దండు వెంకట నారాయణమ్మ కుటుంబ సభ్యులను సోమవారం వైసిపి సిఈసి సభ్యురాలు, ధర్మాన పద్మప్రియ పరామర్శించారు. అలాగే చెన్నాపురం గ్రామంలో మృతి చెందిన వందాన వెంకటరమణ కుటుంబ సభ్యులకు, అదే గ్రామానికి చెందిన మట్ట చిన్నమ్మ కుటుంబ సభ్యులకు, సడగల లచ్చమ్మ కుటుంబ సభ్యులకు, గొనపపేట గ్రామంలో జమ్ము తులసమ్మ కుటుంబ సభ్యులకు, బసివలస గ్రామంలో రెడ్డి మహాలక్ష్మీ కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, ఆరంగి మురళీధర్, పిఏసియస్ అధ్యక్షులు, పొన్నాన దాలినాయుడు, వైసిపి ప్రతినిధులు, సురంగి నర్సింగరావు, రాజాపు అప్పన్న, బొబ్బాది ఈశ్వరరావు, తోట భార్గవ్, కొంక్యాన నర్సింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను అక్రమణదారుల నుంచి కాపాడాలి

మేజరు పంచాయతీ సర్పంచ్ సంజీవరావు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : కోటబొమ్మాళి మేజరు పంచాయతీ పరిధిలో పలువురు అక్రమణదారులు ప్రభుత్వ భూములను అక్రమించి శాశ్విత భవనాలు, షాపులు నిర్మించుకున్నారని వాటిపై పూర్తి స్థాయిలో ధర్యాప్తు జరిపి ప్రభుత్వ భూములను అక్రమణదారుల నుంచి కాపాడాలని సర్పంచ్ కాళ్ళ సంజీవరావు సోమవారం శ్రీకాకుళంలో కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందనలో పిర్యాదు చేశారు. మేజరు పంచాయతీ పరిధిలో గల కొండ ఉందని వర్షాకాలం ఈ కొండపై పడిన నీరు నేరుగా సర్వేనెంబర్ 185-2 శ్మశాన భూమి, ఊరమ్మతల్లిగుడి, 224, 225, 228, 229 సర్వేనెంబర్లులో ప్రవేశిస్తూ సర్వే నెంబర్ 251-5, 253-1, 253-15 గుండా ప్రవహించి వివిధ చెరువులకు వెళ్లేదని, చెరువులో ఉన్న నీటిని వ్యవసాయానికి ఉపయోగపడేదని, కానీ ఈ సర్వనెంబర్లు గల భూమిని పలువురు అక్రమణదారుల అక్రమించిటం వల్ల కొండపై పడిన నీరు గ్రామంలోకి వచ్చి రోడ్లు, ఇంటి మధ్యలో ఉండిపోతుందని, కొండ నుంచి వచ్చిన నీరు కావడంతో నీరుతో వచ్చిన బురద సీసీరోడ్లు పైనా, డ్రైనేజీలలో పేరుకుపోతుందని దీంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వీటిపై పూర్తి స్థాయిలో ధర్యాప్తు జరిపి అక్రమణ దారులు నుంచి ప్రభుత్వ భూమిని రక్షించాలని గ్రామస్థులతో కలిసి ఆయన పిర్యాదు చేశారు.

పాణిగ్రాహి స్మారక సభ విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - మందస : మండలం బొడ్డపాడులో ఈ నెల 22వ తేదీన జరగనున్న విప్లవ కవి సుబ్బారావు పాణిగ్రాహి 54వ స్మారక సభను విజయవంతం చేయాలని అరుణోదయ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్, ప్రజా కళామండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.నీలకంఠం కోరారు. సోమవారం హరిపురంలో అరుణోదయ, ప్రజా కళామండలి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాణిగ్రాహి ఆశించిన సమాజం కోసం ఈ నేల విముక్తి కోసం సాగే పోరాటాల్లో విప్లవ సాంస్కృతిక సంస్థలు సైతం తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నాయని అన్నారు. ఎఐకెఎంఎస్ నాయకులు తాండ్ర ప్రకాశ్, గొరకల బాలక్రిష్ణ, ప్రగతి శీల మహిళా సంఘం నాయకులు పి.అరుణ, మణి, ప్రజా కళా మండలి జిల్లా నాయకులు చిరంజీవులు, కుమార్, అరుణోదయ నాయకులు కుత్తుం ఢిల్లీరావు, పి.లక్ష్మణరావు, ప్రజాసంఘాల నాయకులు మెరగాన గోపాలం, బర్ల గోపి, రాపాక మాధవరావు, కృష్ణవేణి, బర్ల జానకమ్మ, ఎం.జానకమ్మలు తదితర కళాకారులు విప్లవ గీతాలు అలపించారు.

ఘనంగా ఎంపీ రామ్మోహన్‌నాయుడు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : శ్రీకాకుళం పార్లమెంటు సభ్యుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కింజరాపు రామ్మోహన్ నాయుడు 37వ జన్మదిన వేడుకలు సోవారం స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి ఆలయంలో, టిడిపి పార్టీ కార్యాలయంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్ అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కొత్తమ్మతల్లి ప్రధాన అర్చకులు సుసరాపు గణపతిశర్మ ఎంపీ రామ్మోహన్‌నాయుడు పేరున అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఎంపీ రామ్మోహన్ నాయుడు నిరంతరం ప్రజల కోసం పోరాటం చేస్తూ తండ్రి దివంగత కింజరాపు ఎర్రన్నాయుడు అడుగుజాడల్లో నడుస్తున్నాడని, అలాగే బాబాయ్ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసనసభ్యుడు కింజరాపు అచ్చెన్నాయుడుతో కలిసి నిత్యం పేద ప్రజల అభ్యున్నతికి కృషిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తర్ర రామక్రిష్ణ, పార్టీ ఎంపీటీసీ వట్ట సింహాచలం, సీనియర్ నాయకులు వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, కర్రి అప్పారావు, నంబాళ శ్రీనివాసరావు, సాసుమంతు ఆనందరావు, హనుమంతు అప్పలరాజు, దేవాది సింహాద్రి, మాజీ సర్పంచ్‌లు పూజారి శైలజ, గొండు లక్ష్మణరావు, బాడాన రమణమ్మ, కోరాడ గోవిందరావు, లాడి శ్రీనివాసరావు, బి. రంగరావు, కోరాడ సునీల్, కొత్తపేట, కిష్టుపురం కింజరాపు యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన నాక్ బృందం

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సోమవారం నాక్ పీర్ టీం సందర్శించారు. ఈ సందర్భంగా నాక్ బృంద సభ్యులకు కళాశాల ప్రిన్సిపాల్, డా.పి.లత పుష్ప గుచ్ఛాలు అందించి, ఘనంగా స్వాగతం పలికారు. ప్రతీ ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే నాక్ బృందం కళాశాలలో జరుగుతున్న పలు కార్యక్రమాలపై వివిధ కోణాలలో పరిశీలిస్తుంది. మొదటి రోజు పరిశీలనలో భాగంగా ప్రిన్సిపాల్‌తో పాటు అన్ని శాఖల యొక్క సమగ్ర సమాచారంతో పాటు రికార్డులను, ఫైల్స్‌ను పరిశీలించారు. అలాగే ప్రయోగశాలల్లోని విధ్యార్థులు చేసే ప్రయోగాలను నమూనాలు సేకరించారు. అంతేకాక కళాశాలలో మూత్రశాలలు, మంచినీటి సదుపాయం, వర్షపునీటి పరిరక్షణా విధానం, ఆర్గానిక్ ఫార్మింగ్, వర్మికంపోస్ట్ తయారీ విధానం పరిశీలన చేశారు. దీనితో పాటు ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి, క్రీడల డిపార్ట్‌మెంట్, గ్రంథాలయాన్ని సందర్శించారు. అనంతరం విధ్యార్థుల తల్లితండ్రులతోను, పూర్వపు విధ్యార్థులతోను, ప్రస్తుతం చదువుతున్న విధ్యార్థులతోను సంభాషించారు. అనంతరం విధ్యార్థులు నిర్వహించే కల్చరల్ ఈవెంట్స్‌ను తిలకించారు. ఈ కార్యక్రమంలో నాక్ కమిటీ ఛైర్మన్, డా.కృష్ణశర్మ, కో-ఆర్డినేటర్, డా.కృష్ణమరాజు సంగరాజు, మెంబర్ కో-ఆర్డినేటర్, డా.ప్రవీణ్ అక్తటీర్ పండిట్, ఏపిసిసిఈ ప్రతినిధిగా డా.ఐ. విజయబాబు, బిఆర్ఏయు ప్రతినిధి, ప్రొఫెసర్, అడ్డయ్యతో పాటు కళాశాలకు చెందిన అధ్యాపకులు పాల్గొన్నారు.

కళింగాంధ్ర సాహితీ చరిత్రలో మైలురాయి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : ఉత్తరాంధ్ర అనే మాటను తీవ్రంగా వ్యతిరేకిస్తూ, కళింగాంధ్ర అనే మాటను అన్ని రంగాల వారు వినియోగించాలని కళింగాంధ్ర సాంస్కృతిక సంస్థ నిర్వహించిన సాహితీ సమాలోచన సభలు తీర్మానించాయి. శని, ఆదివారాల్లో జరిగిన ఈ సభలు విజయవంతమయ్యాయి. కేవలం ఈ సభల నిర్వహణ కోసమే తాత్కాలికంగా ఏర్పడిన కళింగాంధ్ర సాంస్కృతిక వేదికను, రిజిస్టర్డ్ సంస్థగా కొనసాగించాలని, నిర్వాహకులు నిర్ణయించారు. కథ, నవల, కవిత్వం, నాటకం అంశాలపై జరిగిన సమాలోచనల ప్రారంభ, ముగింపు కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు ప్రత్యేకంగా ఆసక్తి కనబరిచి రెండు రోజుల సభల నిర్వహణకు, ధర్మాన చారిటబుల్ ట్రస్ట్ తరఫున ఆర్థికంగా పూర్తి సాయం అందించడం విశేషం. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ రంగాల్లో నిష్ణాతులైన కవులు, రచయితలు హాజరై ఆధునిక కథ, నాటకం, అభ్యుదయ కవిత్వం, విప్లవ సాహిత్యం, వ్యవహారిక భాషా ఉద్యమం కళింగాంధ్రనుంచే ప్రారంభమయ్యాయని వక్తలు చెప్పారు. గిడుగు, గురజాడ, శ్రీశ్రీ, ఆరుద్ర, చాసో, రావిశాస్త్రి, బలివాడ, గండికోట, కారా మాస్టారు నుంచి ప్రస్తుతం అట్టాడ అప్పలనాయుడు, డాక్టర్ దీర్ఘాసి విజయభాస్కర్, గంట్యాడ గౌర్నాయుడు, మరి అందరూ నవ కవులు కళింగాంధ్ర సాహిత్య సంప్రదాయాలను కొనసాగిస్తున్నారని వక్తలు సోదాహరణంగా వివరించారు. నాగార్జున యూనివర్శిటీ పూర్వ వైస్ ఛాన్సలర్ ఆచార్య కొలకలూరి ఇనాక్ ప్రత్యేకంగా తెలుగు సాహిత్య చరిత్రలో కళింగాంధ్ర విశిష్టతను వివరించారు. అణచివేత, దోపిడీ, వెనుకబాటు తనం వంటి కారణాల వల్లనే తెలంగాణ, కళింగాంధ్ర నుంచి గొప్ప సాహిత్య సృష్టి జరిగిందని అన్నారు. ఇది ఇంకా విస్తృతంగా జరిగితే, కళింగ ఆంధ్రుల సామాజిక స్థాయి పెరుగుతుందని చెబుతూ, అందుకు ఈ సమాలోచన సభలు కచ్చితంగా దిశా నిర్దేశం చేస్తాయని తన నమ్ముతున్నట్టు విశ్వాసం వ్యక్తం చేశారు. ముగింపు కార్యక్రమంలో ఇటీవల డాక్టర్ వైయస్సార్ జీవన సాఫల్య పురస్కారాలు అందుకున్న అట్టాడ అప్పలనాయుడు, పద్మశ్రీ ఎడ్ల గోపాలరావు, కోన సన్యాసులను ధర్మాన చారిటబుల్ ట్రస్ట్ ప్రత్యేకంగా సత్కరించింది. ఇటీవల పూరీ తీరంలో జరిగిన అంతర్జాతీయ సైకత శిల్ప ఉత్సవాలలో ఉత్తమ ప్రశంసలు పొందిన ఆదివాసి సైకత శిల్పి గేదెల హరిబాబును కూడా సత్కరించారు. అనంతరం గత రాత్రి జరిగిన నిర్వాహకుల సమీక్షా సమావేశంలో, రెండు రోజుల సభలను విజయవంతం చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. కళింగాంధ్రా సాంస్కృతిక వేదిక పేరుతో భవిష్యత్తులోనూ కార్యక్రమాలు నిర్వహించడానికి ఒక ప్రణాళికను రూపొందించాలని సమావేశం నిర్ణయించింది. డాక్టర్ విజయభాస్కర్, అప్పలనాయుడు, నల్లి ధర్మారావు, పొగిరి సుగుణాకర రావు నూతన సంస్థ నిర్మాణ బాధ్యతలు స్వీకరించాలని సమావేశం నిర్ణయించింది.

జాతీయ స్థాయి స్కూల్‌గేమ్స్ పోటీలకు నిమ్మాడ విద్యార్థి

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : మండలం నిమ్మాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడువ తరగతి చదువుతున్న కర్రి దిలీప్ అండర్-14 విభాగంలో జాతీయ స్థాయి స్కూల్‌గేమ్స్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.వి. రమణమూర్తి సోమవారం తెలిపారు. కర్రి దిలీప్ ఈనెల 22 నుంచి భువనేశ్వర్‌లో జరిగే జాతీయ స్థాయి స్కూల్‌గేమ్స్ పోటీలలో పాల్గొంటాడని ఆయన తెలిపారు. దీంతో హెచ్‌ఎం రమణమూర్తి, పిఈటి ఉపాధ్యాయులు ఎన్. జగదీష్‌లు దిలీప్‌కు అభినందనలు తెలియజేశారు.

డంపింగ్ యార్డ్ పరిశీలించిన 'బురల్లి'

విశాలాంధ్ర - నరసన్నపేట : పట్టణ శివార్లో వున్న డంపింగ్ యార్డ్‌ను సోమవారం మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు పరిశీలించారు. ఈ సంధ ర్భంగా ఆయన మాట్లాడుతూ డంపింగ్ యార్డ్‌లో పట్టణానికి చెందిన చెత్త భారీ స్థాయిలో పేరుకుపోయిందని, చెత్తను డంపింగ్ చేసేందుకు వాహనాలు లోపలకు వెళ్ళటం లేదని తెలిపారు. ఈ విషయమై ఆర్‌డబ్ల్యుఎస్ జేఈతో మాట్లాడి, జెసిబితో సహాయంతో చదును చేసి, వాహనాలుకు ఎటువంటి ఆటంకం లేకుండా చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ ఈవో, ఎస్.చిన్నారావు, సీనియర్ అసిస్టెంట్, మురళీ, ఆర్‌డబ్ల్యుఎస్, జేఈ, ఉదయ్‌భాస్కర్, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కళా ఉత్సవాలకు కవిటి విద్యార్థి

విశాలాంధ్ర - కవిటి : రాష్ట్ర ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ(ఎస్సీఈఆర్టి)వారి ఆధ్వర్యంలో ఈనెల 14,15 వ తేదీలలో విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి కళా ఉత్సవాలలో కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటి బహుమతులు గెల్చుకున్నారు. త్రీడీ ఆర్ట్స్ విభాగంలో 10వ తరగతి చదువుతున్న సూరాడ్ దేవరాజు రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి గెల్చుకుని జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.అదే విధంగా జానపద నృత్యంలో వంకీల అరుణ్ కుమార్, జానపద గీతంలో పేడూరి వైష్ణవి లు ద్వితీయ బహుమతి సాధించి శ్రీకాకుళం ఖ్యాతిని రాష్ట్రంలో చాటారు.వీరికి శిక్షణ నిచ్చిన ఉపాధ్యాయులు పి.బి.కె శర్మ ను సర్పంచ్ పూడి లక్ష్మణరావు, ప్రధానోపాధ్యాయులు మల్లేశ్వరరావు,మండల కో ఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్,ఎంపీటీసీ పూడి నీలాచలం, పిఎంసి చైర్మన్ మొగిలిపూరి కృష్ణారావు, ఉపాధ్యాయ సిబ్బంది,గ్రామస్తులు సాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. అలాగే గెలుపొందిన విద్యార్థులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో జానకిరావు, పి.వాసుదేవరావు, గిరిబాబు, రాధిక, జ్యోతి కుమారి, ఎన్ ఈ శర్మ, పిడి జి.ప్రకాష్ పాల్గొన్నారు.

గరిమెళ్ళ ఆశయం సజీవం

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : భౌతికంగా కను మరుగైనా, గరిమెళ్ళ సత్య నారాయణ ఆశయాలు, ఆలోచనలు సజీవంగా ఉన్నాయని కవి, రచయిత, జర్నలిస్టు నల్లి ధర్మారావు అన్నారు. గరిమెళ్ళ వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక నాగావళి తీరంలోని తేజోమూర్తుల మార్గంలో గల గరిమెళ్ళ విగ్రహానికి పూలమాలవేసి ఏపీయూడబ్ల్యూజే, సామ్నా, అరసం సంస్థల తరఫున వాటి ప్రతినిధులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ధర్మారావు మాట్లాడుతూ జాతీయ గేయ కవితా సార్వభౌముడిగా, ప్రజల పాటల త్యాగయ్యగా, ఆంధ్రుల సుబ్రహ్మణ్య భారతి గా ఎందరెందరో ప్రముఖులు కొనియాడిన గరిమెళ్ళ సాహిత్యం ద్వారా కాకుండానే, వ్యక్తిత్వం ద్వారా కూడా ఆదర్శవాదిగా నిలిచారని చెప్పారు. చనిపోయిన నాటికి నిరుపేదగా, దయనీయ స్థితిలో జీవితం ముగించిన గరిమెళ్ళ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తే అతనికి సరైన నివాళి కాగలదని కోరారు. విగ్రహం పెట్టిన తర్వాత తమ పని అయిపోయిందని ఇంటాక్ వంటి సంస్థలు చేతులు దులుపుకోవడం చాలా బాధగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎన్ ఈశ్వరరావు, సామ్నా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎం.వి మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తా

టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శిరీషా

విశాలాంధ్ర - పలాస : అంగన్వాడీల సమస్యలు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, విజయనగరం జిల్లా బోగాపురం యువగళం ముగింపు కార్యక్రమంలో నారా లోకేష్ దృష్టికి తీసుకు వెళ్లి టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తానని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషా అంగన్వాడీ కార్యకర్తలకు హామీ ఇచ్చారు. సోమవారం పలాస ఆర్డీవో కార్యాలయం వద్ద పలాస డివిజన్ అంగన్వాడీలు ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు కాశీబుగ్గ రైల్వే స్టేషన్ జంక్షన్ నుంచి పలాస ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం ఏవోపి బాలకు వినతిపత్రం అందజేశారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషా, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావులు అంగన్వాడీ కార్యకర్తల ధర్నా వద్దకు వెళ్లి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు న్యాయమైన డిమాండ్ల పరిష్కరించే వరకు టీడీపీ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. కార్యక్రమంలో ఎన్.గణపతి, ఎస్.లక్ష్మీనారాయణ, కాశీబుగ్గ, మందస, ఇచ్ఛాపురం, సోంపేట ప్రాజెక్టు ఎం.మంజులకుమారి, ఎన్.హైమావతి,ఎన్. హేమలత, కె.హైమావతి, ప్రజాసంఘ నాయకులు ఎన్.మొఖలింగం, బాలామణి, విజయలక్ష్మీ, మోహిని, టీడీపీ నాయకులు గాలి క్రిష్ణారావు, బి.నాగరాజు, అంబటి కృష్ణమూర్తి, కుత్తుం లక్ష్మణ్‌కుమార్, దువ్వాడ సంతోష్‌కుమార్, వడ్డి యాదగిరి, సప్ప నవీన్‌లు పాల్గొన్నారు.

అంగన్వా డీలకు కాంగ్రెస్ సంఘీభావం : తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు ప్రభుత్వం న్యాయం చేయాలని, వారి డిమాండ్లను పరిష్కరించాలని పలాస నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావు అన్నారు. సోమవారం పలాస ఆర్డీవో కార్యాలయం ఎదుట అంగన్వాడీలు చేపట్టిన ధర్నాకు సంఘీ భావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో అంగన్వాడీలు తమ విధులను నిర్వహిస్తున్నారని, పాదయాత్రలో ముఖ్య మంత్రి జగన్ ఏ హామీలైతే ఇచ్చారో ఆ హామీలు అమలు చేయాలని కోరారు. అనంతరం పలాస తహశీల్దార్ మధుసూధనరావుకు వినతిపత్రం అందజేశారు. తంగుడు వీర్రాజు, శ్యామ సుందరరావులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కవిటి : మండల కేంద్రమైన కవిటి శ్రీ చింతామణి అమ్మవారి ఆలయం వద్ద మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఎంపీ కింజారపు రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ ను ఏర్పాటు చేసి ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ చేతులమీదుగా కట్ చేయించారు.అనంతరం ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియ జేసుకున్నారు. ముందుగా కవిటి శ్రీ చింతామణి అమ్మవారు ఆలయంలో ఎమ్మెల్యే అశోక్, దేశం నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాజపురం గ్రామంలో ఎంపీ లాడ్స్ 5 లక్షల రూపాయలతో కమ్యూనిటీ హాల్ కు ఎమ్మెల్యే బెందాళం అశోక్ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో దేశ నాయకులు వి కృష్ణారావు , బెందాళం రమేష్,ఎస్ వి రమణ,మణి చంద్రప్రకాష్, బాసుదేవ్ రౌల్లో,బెందాళం విజయ్ కృష్ణ,బెందాళం తిరుమల కుమార్, ప్రగడ మని బాబు, సనవల కామేష్, హేమా చలపతి,రొయ్యి భాగ్యశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

బెజ్జిపుట్టుగలో ... మండలంలోని బెజ్జిపుట్టుగ శ్రీ చక్ర పెరుమాళ్ళ స్వామి వారి ఆలయంలో ఎంపీ రామ్మోహన్ నాయుడు జన్మదిన సందర్భంగా అర్చకులు సత్యం స్వామి ఆధ్వర్యంలో మాజీ జడ్పీటీసీలు పొందల కృష్ణారావు, పొందల కుమారి,దేశం నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ ను కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పలాస : పలాస టిడిపి కార్యాలయంలో సోమవారం జిల్లా ఎంపీ రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలో భాగంగా టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష కేక్ కట్ చేసి మిఠాయి పంచిపెట్టారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, బి నాగరాజు, మల్లా శ్రీనివాసరావు, డొక్క శంకర్, అంబటి కృష్ణమూర్తి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆమదాలవలస : పట్టణంలో ఎంపీ కింజ రావు రామ్మోహన్ నాయుడు పుట్టినరోజు వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. సోమవారం రైల్వే స్టేషన్ కూడలి వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు అభి మానులు కేకు ను కట్ చేసి తమ అభిమా నాన్ని చాటుకున్నారు. రైల్వే స్టేషన్ పరిస రాలను అభివృద్ధి చేయడంలో కింజరాపు కృషి

ప్రశంసనీయమని టిడిపి నాయకులు అన్నారు. టిడిపి నాయకులు బోర గోవింద రావు, డాక్టర్ సుధాకర్, ఇంజ రాపు విశ్వ నాథం, కొండబాబు, నాగరాజు, తంగి గురయ్య, నాగళ్ళ మురళి, ఎన్ని శ్రీదేవి, శివ, అప్పలనాయుడు, షేక్ మాలిక్, శిల్లా వెంకట్ గురునాథ్ తదితరులు పాల్గొని రైల్వే స్టేషన్ ఆవరణలో స్వీట్లు వంచిపెట్టారు.

మందస : మండలం హరిపురం బాలిగాం జంక్షన్‌లో శ్రీకాకుళం ఎం.పి కింజరాపు రామ్మోహనాయుడు జన్మదినోత్సవ వేడుకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంతబొమ్మాలి : పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా సంతబొమ్మాలి మండలంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో జన్మదనోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంతబొమ్మాలి ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. అలాగే సవరపేట గ్రామంలో వేంచేసి యున్న శుభప్రద వేంకటేశ్వర స్వామి ఆలయంలో, ఆలయ పీఠాధిపతి రెడ్డి అప్పన్న అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే తాళ్లవలసలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో, జిల్లా తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షులు మెండ దాసునాయుడు చేతులు మీదుగా పేదలకు దుప్పట్లు, పళ్ళు పంపిణీ చేశారు. జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు మండ దాస్ నాయుడుకు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కేకును కట్ చేసి తినిపించారు. ఈ సందర్భంగా జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు మెండ దాసునాయుడు కేకులు కట్ చేసి, తెలుగుదేశం పార్టీ నాయకులకు జీరు భీమారావు, రెడ్డి అప్పన్న, మెండ అప్పారావు, కుచెట్టి కాంతారావు సూరాడ ధనరాజు లకు కేకును తినిపించారు. ఆయా కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ జిల్లా యువత కార్యదర్శి సూరాడ దాసురాజు, అప్పిని వెంకటేష్, శ్రీరంగం రాజులు, చింతాడ భీమారావు, పంగా అసిర్నాయుడు, బెండి అరుణ్ కుమార్, కుశెట్టి భాను ప్రకాష్, చల్ల జగ్గారావు, సవ్వాన ప్రసాదరావు, ధర్మార్జున్ రెడ్డి, పప్పు కృష్ణారావు, అల్లు రమేష్, చిన్ని రవితో పాటు మండలంలో కల వివిధ గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సరుబుజ్జిలి : మండల కేంద్రంలో శ్రీకాకుళం జిల్లా పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి శివాల సూర్యనారాయణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి టిడిపి కుటుంబ సభ్యులందరూ రామ్మోహన్ నాయుడుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు అంబాల రాంబాబు, పల్లి సురేష్, మీసాల రామారావు, తాడేల రమణ, నూక ప్రభాకర్, స్థానిక నాయకులు దవల సింహాచలం, కొమనాపల్లి రవి, దొరబాబు, ఇల్లాకుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మెళియాపుట్టి : శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు కింజరపు రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలను మెళియాపుట్టి మండలంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మండలంలో గల జలక లింగుపురం గ్రామంలో గ్రామసర్పంచ్ రవ్వల అనురాధ గణపతిల ఆధ్వర్యంలో పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలు నిర్వహించగా, అనంతరం మండల దేశం పార్టీ అధ్యక్షుడు భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఎంపీ జన్మదిన వేడుకలను సోమవారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు భాస్కర్ గౌడ్, జనసేన పార్టీ నాయకులు దుక్క బాలరాజు, జోగారావు, సౌందర్య తవిటినాయుడు, ఆనందరావు, దుర్గారావు, అప్పన్న, ప్రకాశరావు, గొర్ల గణపతిరావు, గుమ్మడి చంద్రయ్య, శంకర్, జనార్దన్, నాయుడు, టిడిపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో టివీ మెకానిక్ షాపు దగ్ధం

- తృటిలో తప్పిన ప్రమాధం
- దట్టమైన పొగతో అందోళనలో ప్రజలు
- లక్షలో అస్తి నష్టం

విశాలాంధ్ర -కోటబొమ్మాళి : స్థానిక అయ్యప్పగుడి సమీపంలో టివీ మెకానిక్ షాపులో షార్ట్‌సర్క్యూట్‌తో టివీ మెకానిక్ దగ్ధం అయ్యింది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన జల్లిపల్లి గవరరాజుకు చెందిన టివీ మరియు ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ షాపులో షార్ట్‌సర్క్యూట్‌తో దుకానంలో ఒక్క సారిగా మంటలు చెలరేగాయి. అయితే అప్పటికే గవరరాజు కుటుంబం షాపు షెటర్ మూసి దేవాలయం వెళ్ళిపోవడంతో లోపల ఏమి జరుగుతుందన్నది ఎవరికి అంతు చిక్కలేదు. లోపల ఉన్న టివీ పిక్చర్‌ట్యూబ్‌లు పేలుతండడంతో దట్టమైన పొగలు

అవరించటంతో ఇదీ షాపునుంచా లేక దానికి అనుకొని ఉన్న ఇంట్లోనుంచో తెలియక చుట్టుపక్కల ఇంటిలవారు బయటకు పరుగులు తీశారు. లోపల పేలు ళ్లు మంటలు, బయట దట్టమైన పొగలు వస్తుండడంతో స్థానిక అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వటంతో వెంటనే అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పటంతో కొంత సమయానికి అంతా ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఆ పొగలు మధ్య గ్యాస్ సిలిండర్‌లు కూడా కనిపించటంతో కొంత ఆంధోళనకు గురి చేసింది. ఇంతలో గవరరాజు కుటుంబం దేవాలయం నుంచి వచ్చి కనిపిస్తున్న సిలిండర్ ఖాళీవేనని, నిండు సిలిండర్ వెనుక ఉందని చెప్పడంతో స్థానికులు, అగ్నిమాపక సిబ్బంది తేరుకొని షాపులో ఉన్న సామానులను బయటకు తీసి మంటలను అదుపులోకి తెచ్చారు. అప్పటిలో ఇంట్లో అద్దెకు నివాసముంటున్న సచివాలయ ఉద్యోగి దివ్య పసిపిల్లతో దట్టమైన పొగతో ఉక్కిరిబిక్కిరి కావడంతో కేకలు వేయటంతో స్థానికులు తలుపులు ద్వసం చేసి వారిని బయటకు తీసుకు వచ్చారు. మొత్తం మీద తృటిలో పెద్ద ప్రమాధం తప్పిందని చెప్పక తప్పదు. సంఘటనలో అస్తి నష్టం లక్షల్లో ఉంటుందని రెవెన్యూ, అగ్నిమాపక సిబ్బంది అంచనా వేశారు.

సిఎస్‌తో చర్చలు జరిపించాలి

మంత్రి డా.సీదిరికి జీడి రైతులు వినతి



విశాలాంధ్ర - పలాస : జీడికి గిట్టుబాటు ధర కల్పించాలని, 80 కేజీల బస్తా రూ. 16 వేలకు రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని, కొబ్బరి రైతుల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 14న పలాసలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళామని, సిఎస్ ధనుంజయ రెడ్డితో చర్చలు జరిపిస్తామని సిఎం ఇచ్చిన హామీని అమలు చేయాలని జీడి రైతుల సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్ రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజుకు విన్నవించారు. సోమవారం పలాస మంత్రి కార్యాలయంలో మంత్రి సీదిరి అప్పలరాజును జీడి రైతులు మర్యాదపూర్వకంగా కలిశారు. సిఎస్ ధనుంజయ రెడ్డితో చర్చలు జరిపించాలని కోరారు. దీంతో మంత్రి సానుకూలంగా స్పందించి సిఎస్ ధనుంజయ రెడ్డితో చర్చలు జరిపిస్తామని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో ఏపీ కొబ్బరి రైతు సంఘం కో కన్వీనర్స్ సాతుపల్లి కృష్ణారావు, బత్తిని లక్ష్మీనారాయణ, కుత్తుం వినోద్, కోనేరు గురయ్యా, మద్దిలి రామారావు, సీతారామయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ జినగ లోకేశ్వరి పాల్గొన్నారు.

ఘనకీర్తి గల గరిమెళ్ల ఆదర్శం

- జిల్లాకు గరిమెళ్ళ పేరు పెట్టాలి

- గరిమెళ్ళ పేరిట ప్రత్యేక తపాలా ముద్రిక విడుదల

విశాలాంధ్ర - పోలాకి : మాకొద్దీ తెల్ల దొరతనం అంటూ బ్రిటిష్ వారి గుండెల్లో పాటల తూటా పేల్చిన జాతీయ కవి గరిమెళ్ళ సత్యనారాయణని విశాఖపట్నం రీజియన్ పోస్టల్ మాస్టర్ జనరల్ కల్నల్ వి రాములు అన్నారు. సోమవారం గరిమెళ్ళ సత్యనారాయణ పోస్టల్ కవరు విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ జాతి గర్వించేదగ్గ త్యాగాలు చేశారని కొనియాడారు. అప్పట్లో తెల్లదొరలతో పోరాటం జీవితానికి సవాల్ గా ఉండేదని చెప్పారు. కార్యక్రమం ముఖ్య అతిథి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్థానిక శాసన సభ్యులు ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ గరిమెళ్ళ సత్యనారాయణ ఈ ప్రాంతానికి చెందిన వారు కావడం గర్వంగా ఉందని అన్నారు. గరిమెళ్ళ త్యాగాలు భావితరాలకు ఆదర్శమని చెప్పారు గరిమెళ్ళ వర్ధంతి సందర్భంగా భారత ప్రభుత్వ తపాలా శాఖ సౌజన్యంతో గరిమెళ్ళ మెమోరియల్ ట్రస్ట్ , గరిమెళ్ళ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక తపాలా ముద్రిక ను విశాఖపట్నం రీజియన్ పోస్ట్ మాస్టర్ జనరల్ కల్నల్ వి.రాములు చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ముఖ్య వక్తలు గరిమెళ్ళ ట్రస్ట్ వ్యవస్థాపక కార్యదర్శి కే శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాకు గరిమెళ్ళ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు.నేటి జాతి మరచిపోతున్న జాతి రత్నం గరిమెళ్ళ అని ఆయన అన్నారు. శ్రీకాకుళం సాహితీ సమాఖ్య అధ్యక్షులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ బావి తరాలు గరిమెళ్ళ సత్యనారాయణ త్యాగం ను గుర్తుంచుకునే విధంగా త్యాగాలు ఉన్నాయని కొనియాడారు. ఆ దిశగా విద్యార్థులు ఉన్నత ఆశయాలు కలిగి ఉండాలని కోరారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా ప్రత్యేక తపాలా ముద్రిక ను విడుదల కార్యక్రమంలో తపాల శాఖ సిబ్బంది అధికంగా పాల్గొన్నారు. తపాలా పర్యవేక్షణాధికారి వి.శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తి గరిమెళ్ళ అని ఆయన సేవలు కొనియాడారు. గరిమెళ్ళ మెమోరియల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి బాడాన రాజు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాకు గరిమెళ్ళ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. గరిమెళ్ళ విజ్ఞాన కేంద్ర అధ్యక్షులు వి.జి.కె.మూర్తి మాట్లాడుతూ గరిమెళ్ళ జయంతి, వర్ధంతులు ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. తపాలా ముద్రిక కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమంలో గరిమెళ్ళ విజ్ఞాన కేంద్రం అధ్యక్షులు విజికే మూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గరిమెళ్ళ సత్యనారాయణ కుటుంబ వంశీయులు పలువురు మాట్లాడారు. ప్రగతి సాహిత్య సమాఖ్య అధ్యక్షులు ఐ.గణపతిరావు ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శించిన మాకొద్దీ తెల్లదొరతనం నృత్య రూపకం అందరినీ ఆకట్టుకుంది. దుబ్బ కోటేశ్వరరావు చేసిన వందన సమర్పణ కార్యక్రమంలో డి.సి.సి.బి. చైర్మన్ కరిమి రాజేశ్వర రావు, మండల పరిషత్ అధ్యక్షులు ప్రతినిధి ముద్దాడ బైరాగి నాయుడు, రెంటికోట త్రినాథరావు,తపాలా అధికారులు శ్రావణ్ కుమార్, స్థానిక ఎంపీటీసీ సుంకరి ప్రసాదరావు సర్పంచ్ బేవర నూకరాజు మాజీ సర్పంచ్ లావేటి కృష్ణారావు కమల్ హాసన్, నెయ్యిల మాధవ రావు, శ్రీనివాసరావు,మూర్తి, ప్రధానోపాధ్యాయులు విశ్వేశ్వర రావు, ప్రిన్సిపాల్ నాగేంద్ర శర్మ ,పెద్ద ఎత్తున సాహితీ అభిమానులు పాల్గొన్నారు.

విరబూసిన బ్రహ్మకమలం

విశాలాంధ్ర - అరసవల్లి : నగరపాలక సంస్థ పరిధిలో గుజరాతీపేట సమీపంలో బ్రహ్మకమలం విరబూసింది. ఎంతో పవిత్రత గల ధనుర్మాసం పురస్కరిం చుకుని పార్నంది. విజయ కుమార్ వారి ఇంట విర బూసిన బ్రహ్మ కమలంను వీక్షించేం దుకు పలువురు స్థానికులతోపాటు సమీప ప్రాం తాల నుంచి పెద్దఎత్తున తరలి వచ్చా రు. బ్రహ్మ కమలం వికసించిన ప్రాంతం సకల శుభాలతో విరాజిల్లుతుందని విశ్వాసం.

ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి

విశాలాంధ్ర - సంతబొమ్మాలి : ఈ మండలం బోరుభద్ర శివాలయం వద్ద, సోమవారం బోరుభద్ర తో పాటు పరిసర గ్రామాల సన్నిధానాల్లో ఉన్న అయ్యప్ప స్వామి భక్తులు ఇరుముడి కార్యక్రమం ఘనంగా జరిగింది. బోరుభద్ర సన్నిధానంలో అయ్యప్ప స్వాముల గురు స్వామి ఆరింగి రామారావు ఆధ్వర్యంలో, అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం జరిగింది. అలాగే రూంకు హనుమంతపురం, పాలతలగాం, తదితర గ్రామాల్లో అయ్యప్ప స్వామి దీక్షలు చేపట్టి 41 రోజులు పూర్తయినందున, శబరిమలై అయ్యప్ప స్వామి దర్శనానికి సిద్ధమైన అయ్యప్ప స్వాములకు ఇరుముడి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆయా కార్యక్రమాల్లో అయ్యప్ప స్వాములు భక్తులు విరివిగా పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో 'క్రిస్మస్' వేడుకలు

విశాలాంధ్ర - నరసన్నపేట : మండలంలోని గొట్టిపల్లి పంచాయితీ పరిధిలో వున్న తపోవన వృద్ధాశ్రమంలో ఆదివారం రాత్రి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా నరసన్నపేట పట్టణంలో శివనగర్ కాలనీలో వున్న ఆంధ్రా బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్, ఆర్.ఆనందరావు ఆధ్వర్యంలో మీసాల మధు, రూప దంపతులు, కె.కాంతారావు, రీటా దంపతులు, బి.సునీత, జీవన్‌పాల్ దంపతులు యేసుక్రీస్తు పుట్టినరోజు పురస్కరించుకొని కేక్‌ను కట్ చేశారు. అనంతరం వృద్ధాశ్రమంలో వున్న 30మందికి పైగా వృద్ధులకు పళ్ళు, బట్టలు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా పాస్టర్, ఆనందరావు మాట్లాడుతూ ప్రపంచంలో వున్న ప్రతీ జీవికి రక్షకుడు యేసుక్రీస్తు అని, ఆయన ఆశీస్సులు మనందరికీ శుభాన్ని అందిస్తాయని తెలిపారు.

విజేతలకు బహుమతి ప్రధానోత్సవం

విశాలాంధ్ర - మందస : జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళం ఉమెన్స్ డిగ్రీ కాలేజ్‌లో జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో టెక్కలి విద్యాశాఖ అధికారి పగడాలమ్మ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. మండలం నుంచి వడ్డి లాస్యప్రియ (జెడ్‌పిహెచ్‌ఎస్ మందస) 10వ తరగతిలో 8వ స్థానం, ఒరియా విభాగం నుంచి దుశ్యంత్ (మందస) 5వ స్థానంలో మరియు 9వ తరగతి నుంచి బాడ శ్రీజ (సోండిపూడి), కీర్తన (కొత్తపల్లి), దీపిక (సిరిపురం) వరుసుగా 4,6,7 స్థానాల్లో నిలిచారు. ఒరియా విభాగం నుంచి 9వ తరగతిలో సంజన్ బెహరా (మందస), మోనాలి నేపక్ (సిరిపురం) 4, 5 స్థానాల్లో నిలిచారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్‌చంద్ర పండా, సింహాచలపతి, వి.మురళీలు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్య స్వామిని దర్శనం చేసుకున్న భక్తులు

విశాలాంధ్ర - నరసన్నపేట : పట్టణంలో పెద్దపేట వీధిలో, మండలంలో గొట్టిపల్లి గ్రామ సమీపంలో వున్న శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకునేందుకు సోమవారం భక్తులు బారులు తీరారు. సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా స్వామివారికి వేకువజాము నుండే అర్చకులు, వసనాభి గోపి, మోహనరావు స్వామి వారికి ఆరాధన, పలు పుష్పాలతో అర్చన, పలు పళ్ళ రసాలతో అభిషేకం చేశారు. స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు తీర్ధప్రసాదాలు అందించారు. సాయంత్రం కోలాటం, రాత్రి భజనలు నిర్వహించారు.

స్వంత ఖర్చుతో బోర్ ప్లాట్‌ఫారం నిర్మాణం

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : చేతిపంపు వినియోగంతో రోడ్డుపైకి పారుతున్న నీటిని మళ్ళించాలని ఎన్నిసార్లు మున్సిపాలిటీకి ప్రతిపాదించిన పట్టించుకోకపోవడంతో 21వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కాళ్ళ జయదేవ్ తన స్వంత ఖర్చుతో బోర్‌వెల్ ప్లాట్‌ఫారం నిర్మింపజేసారు. గొల్లవీధిలో బోర్ ద్వారా స్థానికులు ఉపయోగించిన నీటిని కాలువకు మళ్ళించడం ద్వారా ఎటువంటి ఇబ్బంది ఉండదని స్థానికులు అతన్ని అభినందించారు.

జలుమూరులక్ష అగ్ని ప్రమాదం

విశాలాంధ్ర - జలుమూరు : మండలం మర్రివలస పంచాయతీ పరిధికి చెందిన జమ్మినివలసలో ఆదివారం జన్ని రాజు అనే రైతుకు చెందిన వరికుప్పలు అగ్నికి ఆహుతి అయ్యాయి. విషయం తెలుసుకొని రైతులు సంఘటన స్థలానికి వెళ్లి చూసేటప్పటికి రెండున్నర ఎకరాల పంటకు సంబంధించిన వరి కుప్ప పూర్తిగా కాలి బూడిద అయింది. పంట బూడిద పాలు కావడంతో తనను ప్రభుత్వమే ఆదుకోవాలని రైతు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఘటనకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో ఉన్న గామాల్లో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. సోమవారం నీలాపురంలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు 6 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్లు, కాలువ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో మౌళి సదుపాయాలు కల్పించేందుకు పార్టీలకు అతీతంగా అన్ని వార్డులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్, ఎ.ఇ అవినాష్, కౌన్సిలర్లు కర్రి మాధవరావు, నీలాపు నారాయణలు పాల్గొన్నారు.

ప్రకృతి ఉత్పత్తులు అన్ని విధాలుగా మేలు

విశాలాంధ్ర - సోంపేట : ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తులు అన్ని విధాలుగా మేలు చేస్తాయని స్థానిక ఇందిరాకాంతిపథం ఎపిఎం వి.వి.రమణమ్మ పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సేంద్రీయ పద్ధతిలో పండించిన కూరగాయలను ఎంపీడీఓ కార్యాలయం వద్ద విక్రయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో సాగు చేయడంతో పాటు వీటిని ఉపయోగించే వారు ఆరోగ్యవంతంగా ఉంటారని అనేక లాభాలు చేకూరుతాయని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ నగిరి ప్రభావతి, వైసీపీ జిల్లా యువజన విభాగం కార్యదర్శి వజ్జ కృష్ణారావు, ఈఓ వై.వరప్రసాదరావు, మండల యాంకర్ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక నైపుణ్యం మరింత పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర - సోంపేట : విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాన్ని మరింతగా పెంపొందించుకోవాలని మండల విద్యాశాఖాధికారులు జోరాడు, కృష్ణంరాజు పేర్కొన్నారు. మండల విద్యావనరుల కేంద్రం వద్ద సోమవారం విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో 26 పాఠశాలలకు 846 ట్యాబ్‌లు అందాల్సి ఉందని అన్నారు. ప్రస్తుతం 15 పాఠశాలలకు 450 ట్యాబ్‌లు మండల కేంద్రానికి చేరాయని తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

భక్తి పారవశ్యంతో అయ్యప్ప స్వామి పడిపూజ

విశాలాంధ్ర - సంతబొమ్మాలి : మండల కేంద్రమైన సంతబొమ్మాలిలో వేంచేసియున్న శ్రీ శివపార్వతుల ఆలయం వద్ద, అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం అత్యంత భక్తిపారవశ్యంతో జరిగింది. అయ్యప్ప స్వామి మాలలు ధరించిన అయ్యప్ప భక్తులు, వారి కుటుంబాల సమేతంగా పడిపూజ కార్యక్రమం నిర్వహించి భజనలు చేశారు. అయ్యప్ప స్వామి పూజా విధానాన్ని పురోహితులు సుసరాపు శ్రీనివాస్ శేఖర్ శర్మ ఆధ్వర్యంలో చదివి వినిపించారు.

యువగళం సభను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : రాష్ట్రంలో పరిస్థితులను గమనిస్తున్న ప్రజలు ప్రస్తుత పాలక పక్షం పట్ల విసుగు చెంది ఉన్నారని, రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారం దక్కించుకోవడం ఖాయమని ఆ పార్టీ పరిశీలకుడు రాష్ట్ర శెట్టి బలిజ సాధికార సమితి కన్వీనర్ కూడిపూడి సత్తిబాబు అన్నారు. సోమవారం పట్టణంలో పర్యటించి స్థానిక కేడర్‌తో సమావేశమైన ఆయన విజయనగరం నెల్లిమర్లలో పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ముగింపు సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసారు. పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు. యువగళం ద్వారా అధికార పక్షం, ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిలకు గుబులు మొదలైందని, హడావిడిగా పథకాలను ప్రకటించేసి మరోసారి ప్రజలను మభ్యపెట్టి లాభపొందాలని భావిస్తున్న ప్రభుత్వ విధానాలు కుయుక్తులను పూర్తి స్థాయిలో గ్రామీణులకు వివరించాలని కోరారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి సాలిన డిల్లీ యాదవ్ సమన్వయంతో పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు కాళ్ళ ధర్మారావు, నందిక జానకిరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి సాలిన డిల్లీయాదవ్, బి.సి(రెడ్డిక)సాధికార సమితి కన్వీనర్ కొండా శంకర్, కార్యనిర్వాహక కార్యదర్శి బత్తిన క్రిష్ణయ్య, మైనార్టీ విభాగం జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎమ్డీ జిలాని, ఎమ్పీటీసి కాళ్ళ గోపి, కౌన్సిలర్లు కాళ్ళ దిలీప్, గేదెల శేఖర్, నారాయణ బెహరా, ఆశి లీలారాణి, పత్రి తవిటయ్య, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కాళ్ళ జయదేవ్, సారధి,కరగాన క్రిష్ణ, పెదిని బాబ్జి, ఎల్. పద్మనాభం, ఖేత్రబాసి బెహరా, దక్కత డిల్లీరావు, దక్కత కామేష్, సూర్యనారాయణ, గిలాయి క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగులు పెన్డౌన్ కార్యక్రమం

విశాలాంధ్ర - ఆమదాలవలస : రాష్ట్ర జిల్లా సమగ్ర శిక్ష జేఏసీ పిలుపు మేరకు ఉద్యోగుల డిమాండ్స్ సాధన కోసం (ఉద్యోగ భద్రత, పెండింగ్ జీతాలు తక్షణమే విడుదల చేయాలని) పెన్డౌన్ కార్య క్రమాన్ని సోమవారం కూడా కొనసా గించారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట ప్లేకార్డు పట్టుకొని పెన్ డౌన్ చేసి నిరసన తెలిపారు. సర్వ శిక్ష అభి యాన్లో పనిచేసిన ఉద్యోగులు ఉమ్మడి కార్యా చరణ ప్రణాళికలు అమలు చేసేందుకు గాను నూతన జేఏసీ కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఆమదాలవలస మండల జేఏసీ... ఎం వి రమణ, పి.ప్రసాద్, కెజ్యోతి, సిహెచ్ శ్రీనువాసరావు, పి.ముత్యాలరావు, బి.వరహాలనాయుడు లను ఎన్నుకున్నారు. కార్యాలయం ఎదుట నిరసన తెలిపిన వారిలో బొడ్డేపల్లి నరసింగరావు, రమణ, శ్రీను, శైలజ, జ్యోతి, చంద్రకళ, ధన లక్ష్మి, శ్రీను, ప్రసాద్,ముత్యలరావు, వరహాల నాయుడులు వున్నారు.

ఎస్సార్సీపేటలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ

విశాలాంధ్ర - ఆమదాలవలస : మండలం లోని శ్రీనివాస చార్యుల పేటలో సోమ వారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పై ఇంటింటా ప్రచారం నిర్వ హించారు. నియోజకవర్గ సర్పంచుల సంఘం అధ్యక్షులు బొడ్డేపల్లి గౌరీపతి రావు ఆధ్వర్యంలో వైసిపి ప్రభుత్వం పేదలకు చేస్తున్న అన్యాయాన్ని ఇంటింటా వివరించి పేదల పక్షాన పోరాడేది తెలుగుదేశం పార్టీయేనని తెలిపారు. తెలు గు దేశం పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే హామీలను వివరించారు. ప్రభుత్వ వైఫల్యాలు తెలియ జేసి టిడిపికి మద్దతు కూడగట్టారు. అలాగే 20వ తేదీన జరిగే యువగళం ముగింపు సభకు అభిమానులు హాజరుకావాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం పోతేనే రాష్ట్రం అన్ని వేదాలు బాగుప డుతుందని గౌరీపతి రావు అన్నారు. ముందుగా టిడిపి రూపొం దించిన పథ కాలతో పాటు భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను అందించారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ సుగుణ కార్యకర్తలు అభి మానులు పాల్గొన్నారు.

రికార్డుస్థాయిలో ఆరోగ్యశ్రీ పరిహారం : ఎంపీపీ

విశాలాంధ్ర - సోంపేట : రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీపథకం ద్వారా పేదలకు రికార్డుస్థాయిలో 25లక్షల రూపాయల పరిహారం అందించడం గొప్ప విషయమని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు అన్నారు. ఆరోగ్యశ్రీ స్మార్ట్‌కార్డుల పంపిణీ సేవలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో కలిసి టీవీలో వీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేనంతగా 25లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం కార్పోరేట్ ఆసుపత్రుల ద్వారా అందించి పేదల పట్ల ముఖ్యమంత్రి తన మమకారాన్ని చాటుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నగిరి ప్రభావతి, ఎంపీడీఓ బి.వెంకటరమణ, ఈఓపిఆర్‌డి వెంకటేష్, మేజర్ పంచాయతీ ఈఓ వరప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

లాడే శ్రీకృష్ణ ఆధ్వర్యంలో ఎంపీ జన్మదినోత్సవం

విశాలాంధ్ర - హిరమండలం : శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదినోత్సవ కార్యక్రమం సోమవారం హిర మండలం ఆర్టీసీ బస్టాండ్ కు ఎదురు గా గల భవనం లో హిర మండలం టీడీపీ నాయకులు లాడే శ్రీకృష్ణ, లాడే బలరాం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ శాసన సభ్యులు కలమట వెంకట్ రమణ మూర్తి ముఖ్య అతిధిగా పాల్గొని కేక్ ను కట్ చేసి కార్యకర్తలుకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాజీ పాత పట్నం శాసన సభ్యులు మాట్లాడుతూ ఎంపీ రామ్మోహన్ నాయుడు నిండు నూరేళ్లు సుఖంగా జీవించి రాష్ట్ర భవిష్యత్తు కు పాటు పడాలని పిలుపు నిచ్చారు. టీడీపీ నాయకులు లాడే శ్రీకృష్ణ. బలరాం లను మాజీ ఎమ్మెల్యే ఈ సందర్భంగా మెచ్చుకున్నారు. అధిక టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోగ్య శ్రీ పరిమితి పెంపుతో మేలు

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : రాష్ట్ర ముఖ్యమంత్రి వ వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని మున్సిపల్ ఛెయిర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా మెడికల్ చికిత్స పరిమితి 5 లక్షల నుండి 25 లక్షలకు పెంచుతూ తీసుకున్న నిర్ణయంపై ముఖ్యమంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మున్సిపల్ కమీషనర్ ఎన్.రమేష్, వైస్ ఛెయిర్‌పర్సన్ లాభాల స్వర్ణమణి తదితరులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతు ఇదే విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళాలన్న ముఖ్యమంత్రి తలంపుకు అనుగుణంగా పార్టీ శ్రేణులు పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో వై.సి,పి పట్టణ అధ్యక్షులు బలివాడ ప్రకాష్ పట్నాయక్, 1 వ వార్డు కౌన్సిలర్ సుగ్గు ప్రేమ్ కుమార్, 9 వ వార్డు కౌన్సిలర్ బచ్చు జగన్, 18 వ వార్డు కౌన్సిలర్ చీడిపోతు జగన్, పట్టణ జే.సి.ఎస్ కన్వీనర్ సాలిన డిల్లి, నీలాపు డిల్లీ తదితరులతో పాటు ఇచ్ఛాపురం , పురుషోత్తపురం మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు .

ఘనంగా సుబ్రహ్మణ్య షష్ఠి

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : సోమవారం మార్గశిర షష్ఠి నాడు సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి వల్లి దేవసేనల సమేతంగా ఘనంగా పూజలు చేసారు. స్కంధషష్ఠి సందర్భంగా పట్టణంలో శుద్ధి కొండపైన సుబ్రహ్మణ్యేశ్వరాలయంలో ఆలయ అభివృద్ధి కమిటీ, అర్చకులు గణేష్ సహకారంతో అత్యంత వైభంగా సామూహిక పూజలు జరిపి, స్వామివారి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిపించారు. శ్రీ స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని వల్లిదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరాలయంలో అర్చకులు నర్సింహామూర్తి ఆచార్యులు ఆధ్వర్యంలో ఉదయం నుండి అభిషేకాలు చేసి, సుబ్రహ్మణ్యేశ్వర వల్లిదేవసేనల వివాహ ఘట్టాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ నెల 22న నియోజకవర్గ స్థాయి గణిత టాలెంట్ టెస్ట్

విశాలాంధ్ర - జలుమూరు : మండలం కరవంజలో గల ఏపీ మోడల్ స్కూల్ నందు ఈనెల 22వ తేదీన పదో తరగతి విద్యార్థులకు గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నారు. ఈ మేరకు నిర్వాహకులు ఆదివారం విడుదల చేశారు. జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా పిఆర్టియు సహకారంతో ఈ పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి పాఠశాల నుంచి గరిష్ఠంగా ఐదుగురు ఈ పరీక్షలో పాల్గొవచ్చని అన్నారు. పాల్గొనే విద్యార్థులు ఈనెల 20వ తేదీలోగా వివరాలు తెలపాలని కోరారు.

ఘనంగా ఎంపీ రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - సరుబుజ్జిలి : సరుబుజ్జిలి మండలంలో కింజరాపు రామ్మోహన్ నాయుడు పుట్టినరోజు వేడుకల్లో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ఎరగాం పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గురువు తిరుమల రావు పేద కుటుంబాలైన మంజు సింహాచలం, బి.సూరమ్మ మరియు బిర్లంగి సింహాచలం కుటుంబాలకు నిత్యవసర సరుకులు మరియు నాణ్యమైన బియ్యం ప్యాకెట్లు పంపిణీ చేశారు. తండ్రి కోల్పోయి పేదరికంలో ఉన్న బి. వేణుగోపాల్ పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, పాఠశాలలో ప్రథమ స్థానం సాధించి నందున రామ్మోహన్ నాయుడు పుట్టినరోజు కానుకగా..... ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫీజును తానే స్వయంగా కట్టారు. సరుబుజ్జిలి మండలంలోని శ్రీశ్రీశ్రీ వెంకట సాయి కళాశాల ప్రిన్సిపాల్ బి. పురుషోత్తమరావు కు నేరుగా ఫీజు ను అందజేశారు. ద్వితీయ సంవత్సరం ఫీజు కూడా తానే స్వయంగా భరిస్తానని తెలియపరిచారు. వెంకట సాయి ఉపాధ్యాయ బృందం తిరుమలరావు ఉదారతనాన్ని మెచ్చుకున్నారు. ఉపాధ్యాయ బృందమంతా రామ్మోహన్ నాయుడుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గురువు రాజాజీ, అంబటి ఉమామహేశ్వరరావు, రావాడ నాగభూషణం, కింజరాపు కిషోర్, నాగళ్ళ సాయికుమార్, బైరాగి రవిదాస్ తదితరులు పాల్గొన్నారు.

సంతబొమ్మాలి : అభివృద్ధి సాధ్యమని సంతబొమ్మాలి మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి రెడ్డి అప్పన్న అన్నారు. పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా బోరుభద్ర పంచాయతీలో మాజీ ఎంపీటీసీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వజ్జ ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో జన్మదినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు తినిపించారు. ఈ సదర్భంగా రెడ్డి అప్పన్న మాట్లా డుతూ, పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, అన్ని సామాజిక వర్గాల అభివృద్ధికి కింజరాపు కుటుంబ సభ్యులకు కారణమని అన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, టెక్కలి నియోజక వర్గం ఎమ్మెల్యే కింజరాపు అచెన్నాయుడు, పార్లమెంటు సభ్యులు కింజరపు రామ్మోహన్ నాయుడు సంయుక్తంగా అభివృద్ధి పదం వైపు నడిపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వల్లభ వసంతరావు, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సోంపేట/కంచిలి: ఎంపీ రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలు సోమవారం కంచిలి మండల కేంద్రంలో మండల టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల టీడీపీ నేతలు బంగారు కురయ్య, మాదిన రామారావు, కేశవరావు, బెందాళం శోభన్‌బాబు, తదితరులు పెద్దసంఖ్యలో హాజరై బర్త్‌డే కేక్ కట్ చేసి జన్మదిన ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ యువనాయకుడు, శ్రీకాకుళం ఎంపి రామ్మోహన్‌నాయుడు జన్మదిన వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా ఉందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ భారీ మెజార్టీతో రామ్మోహన్‌నాయుడు గెలవడం ఖాయమని అన్నారు.

ఇచ్ఛాపురం : శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు పుట్టిన రోజు వేడుకలను పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. శ్రీ స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం కేక్ కట్ చేసుకుని సంతోషాన్ని

పంచుకున్నారు. తిరుగులేని ప్రజాదరణ కల్గిన పార్లమెంట్ సభ్యునిగా ప్రజా సమస్యలపై గళాన్ని విన్పించే నాయకునికి మేలు జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు కాళ్ళ ధర్మారావు, నందిక జానకిరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి సాలిన డిల్లీయాదవ్, బి.సి(రెడ్డిక)సాధికార సమితి కన్వీనర్ కొండా శంకర్, కార్యనిర్వాహక కార్యదర్శి బత్తిన క్రిష్ణయ్య, మైనార్టీ విభాగం జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎమ్డీ జిలాని, ఎమ్పీటీసి కాళ్ళ గోపి, కౌన్సిలర్లు కాళ్ళ దిలీప్, గేదెల శేఖర్, నారాయణ బెహరా, ఆశి లీలారాణి, పత్రి తవిటయ్య, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కాళ్ళ జయదేవ్, సారధి,కరగాన క్రిష్ణ, పెదిని బాబ్జి, ఎల్. పద్మనాభం, ఖేత్రబాసి బెహరా, దక్కత డిల్లీరావు, దక్కత కామేష్, సూర్యనారాయణ, గిలాయి క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.